మాజీ మంత్రికి పండుగ శుభాకాంక్షల వెల్లువ

మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డిని సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

వనపర్తి టౌన్, అక్టోబర్ 14: దసరా పండుగను పురస్కరించుకొని నియోజక వర్గ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, ప్రజలు మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి స్వగృహానికి చేరుకొని ఆయనకు శమీ పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే బీఆర్‌ఎస్ నాయకుడు కృష్ణానాయక్ కుమారుడు శంకర్‌నాయక్ గత ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ఏఈగా ఉద్యోగం సాధించాడు. ఉద్యోగం సాధించిన శంకర్‌నాయక్‌ను మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, రమేశ్‌గౌడ్, కురుమూర్తి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, రాళ్లకృష్ణయ్య, నందిమల్ల అశోక్, మాణిక్యం, ధర్మానాయక్, గులాం ఖాదర్ ఖాన్, నీలస్వామి, జోహెబ్ హుస్సేన్, నాగవరం వెంకటయ్య, స్టార్ రహీం, యుగంధర్‌రెడ్డి, రమేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాలటౌన్, అక్టోబర్ 14: ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో సోమవారం ఎస్‌ఎఫ్‌జీ ఆధ్వర్యంలో 68వ అండర్ 14 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములను సమానంగా తీసుకున్నప్పుడే రాణిస్తారని చెప్పారు. ఓటమిని విజయానికి నాందిగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌జీ జిల్లా సెక్రటరీ జితేందర్, డీవైఎస్‌వో ఆనంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, కౌన్సిలర్లు మురళి, నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రామన్‌గౌడ్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో విద్యుత్‌కంచెలు ఏర్పాటు చేయొద్దు

- ఎస్పీ రావుల గిరిధర్

పాన్‌గల్, అక్టోబర్ 14 : జిల్లాలోని రైతులు తమ పొలాల్లోని పంటలను రక్షించుకునేందుకు ఏర్పాటు చేసుకున్న కంచెలకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వరాదని ఎస్పీ రావుల గిరిధర్ రైతులకు సూచించారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులు అడవి జంతువుల బారినుంచి పంటలను రక్షణగా ఏర్పాటు చేసుకున్న విద్యుత్ కంచెల ద్వారా అమాయకులైన ప్రజలు, పశువులు మృత్యువాతకు గురవుతున్నాయన్నారు. విద్యుత్ కంచెలను గుర్తించక ప్రజలు మృత్యువాత పడడంతో ఆయా కుటుంబాలు దిక్కుతోచని స్థితికి చేరుకుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల హెచ్చరికలు పాటించక, విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో చాలామంది అమాయక ప్రజలు, రైతులు విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడ్డారని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా విద్యుత్ , పోలీసు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కోరారు.

ప్రజావాణికి 6 ఫిర్యాదులు

వనపర్తి టౌన్, అక్టోబర్ 14: జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 6 ఫిర్యాదులు అందాయని ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో ఆయన స్వయంగా మాట్లాడి ఫిర్యాదులను స్వీకరించారు. భూ తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు 3, కుటుంబ తగాదాలు 2, పరస్పర గొడవల ఫిర్యాదులు 1 మొత్తం 6 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ చెప్పారు.

ఎస్పీని కలిసిన పోక్సో కోర్టు పీపీ

వనపర్తి జిల్లా పోక్సో కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసాచారి జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గోపాల్‌రెడ్డితో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రావుల గిరిధర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు ఎస్పీ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వపరంగా బాధితులకు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పోలీస్ అధికారులు, కానిస్టేబుళ్ల సమన్వయంతో బాధితులకు అండగా ఉండి వారి తరఫున వాదనలు విని శిక్షల శాతం పెంచి బాధితులకు భరోసాను కల్పించాలని ఎస్పీ అన్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు ఉన్నారు.

బ్యాంకర్లు నిర్లక్ష్యం వీడాలి

- కేంద్రప్రభుత్వ పథకాలను పేదలకు అందించాలి
- ఎంపీ మల్లురవి

వనపర్తి, అక్టోబర్ 14(నమస్తే తెలంగాణ) : పేదల అభ్యున్నతి, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, ప్రధానమంత్రి సురక్ష యోజన, అటల్ బీమా యోజన వంటి ముఖ్యమైన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించకుండా బ్యాంకర్లు నిర్లక్ష్యం చేస్తున్నారని వనపర్తి జిల్లా దిశ కమిటీ చైర్మన్, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో మల్లురవి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ(దిశ) సమావేశం నిర్వహించగా వనపర్తి, దేవరకద్ర ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లురవి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే అనేక బీమా పథకాలను ప్రజలకు అందించడంలో బ్యాంకులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. ఒక్కొక్క బ్యాంక్ ఒకటి, రెండు మాత్రమే చేయించారని, రెన్యువల్‌కు వచ్చేసరికి అది కూడా లేదని మరీ ఇంత నిర్లక్ష్యం పనికిరాదన్నారు. ముద్ర రుణాలు, టర్మ్‌లోన్, ప్రయారిటీ సెక్టార్, నాన్ ప్రయారిటీ సెక్టార్ వారీగా ఇవ్వాల్సిన రుణాలు సైతం నిర్దేశించిన లక్ష్యాలు సాధించలేదని బ్యాంకర్ల పనితీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట రుణాలు సహితం బ్యాంకర్లు లక్ష్యం మేరకు రైతులకు ఇవ్వడం లేదని బ్యాంకర్ల పనితీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. వచ్చే దిశ సమావేశం నాటికి ప్రజలకు అవగాహన కల్పించి లక్ష్యాలు సాధించాలని ఆదేశించారు. ఎస్సీ సంక్షేమ శాఖ ద్వారా యువతకు, మహిళలకు స్వయం ఉపాధికి 80శాతం సబ్సిడీతో 2021-22లో మంజూరైన రుణాలు ఇప్పటి వరకు గ్రౌండింగ్ కాకపోవడంపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 80శాతం డబ్బులు ప్రభుత్వం ద్వారా మంజూరై బ్యాంకుల్లో మూలుగుతున్నా... బ్యాంకులు ఇవ్వాల్సిన 20శాతం ఇవ్వకుండా ఆలస్యం చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. సమావేశానికి రాని బ్యాంక్ మేనేజర్లు కలెక్టర్‌కు సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పని చేసినప్పుడే సంక్షేమ పథకాలు పేదలకు అందుతాయన్నారు. అనంతరం విద్య, విద్యుత్ తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. సమీక్షలో రాష్ట్ర మైనార్టీ బోర్డు చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఎల్‌డీఎం కౌశల్ కిశోర్ పాండే, జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దిశ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్, ఎంపీ డాక్టర్ మల్లురవి

మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరుచేయాలి

మదనాపురం, అక్టోబర్ 14 : మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని విశ్వేశ్వర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో దిశ కమిటీ చైర్మన్ ఎంపీ మల్లు రవి, కలెక్టర్ ఆదర్శ్ సురభికి చైర్‌పర్సన్ వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో స్వచ్ఛభారత్ మిషన్ (ఎస్‌బీఎం) పథకంలో భాగంగా అనేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం వలన మున్సిపాలిటీ సెంట్రల్ లెవల్‌లో 3వ ర్యాంకు సాధించిందని గుర్తుచేశారు. గతేడాది నుంచి మున్సిపాలిటీకి నిధులు రావడం లేదని, స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే ఎనిమిదేండ్ల కిందట దివ్యాంగుల గృహనిర్మాణాల కోసం స్థలాలు కేటాయించారని, ఇప్పటి వరకు ఆ స్థలాల్లో నిర్మాణాలు చేపట్టలేదని, దివ్యాంగుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని 30మందికి గృహ నిర్మాణాల కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే కొత్తకోట ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ నిర్మాణ పనులను పూర్తిచేస్తూ, అదనపు గదుల నిర్మాణం చేపట్టాలని వినతిలో పేర్కొన్నట్లు ఆమె తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ సంతోష్

గద్వాల, అక్టోబర్14 : ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ సంతోష్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి మొత్తం 20ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజావాణిలో ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు పంపుతామని వారు క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఫిర్యాదుల స్వీకరణలో కలెక్టర్‌తోపాటు అదనపు కలెక్టర్లు నర్సింగరావు, లక్ష్మీనారాయణ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి

- బీఆర్‌ఎస్వీ జిల్లా నాయకుడు కురువ పల్లయ్య

అయిజ, అక్టోబర్ 14 : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ భర్తీ చేసి విద్య వ్యవస్థలను గాడిలో పెట్టాలని కలెక్టర్ సంతోష్‌కు బీఆర్‌ఎస్వీ జిల్లా నాయకుడు కురువ పల్లయ్య కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రధానంగా అయిజ మండలంలో ఉపాధ్యాయల కొరత తీవ్రంగా ఉండడంతో విద్యార్థులు విద్యకు నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులను బదిలీ చేయడంతో ఎంతోమంది ఉపాధ్యాయులు పట్టణాలకు వెళ్లిపోవడంతో గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీ ఏర్పడ్డాయని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఖాళీలను మొత్తం ఓపెన్‌లో చూపించి భర్తీ చేయాలని, ఉపాధ్యాయుల పోస్టుల భర్తీలో అయిజ మండలానికి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. మండలంలోని మూడు కాంప్లెక్స్ పాఠశాలల సముదాయాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేసి గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను మెరుగుపర్చేందుకు కృషి చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు పల్లయ్య తెలిపారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్వీ జిల్లా నేత కురువ పల్లయ్య

బాధితుల సమస్యలను పరిష్కరించాలి

- ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాలలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ

గద్వాల, అక్టోబర్ 14 : ప్రజావాణికి వచ్చే బాధితుల సమస్యలను ఆయా పోలీస్‌స్టేషన్ల అధికారుల చట్టపరంగా పరిష్కరించాలని ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశించారు. సోమవారం పోలీస్ ప్రజావాణి కార్యక్రమానికి 8ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాధితులకు ప్రతి సోమవారం అందుబాటులో ఉంటానని బాధితులు ఎవరైనా తమకు పోలీస్‌స్టేషన్‌లో న్యాయం జరగలేదని భావించినట్లైతే తమను నేరుగా కలిసి ఫిర్యాదులు చేయవచ్చన్నారు. భూ తగాదాలు, ఆస్తి తగాదాల విషయంలో చట్ట ప్రకారం నడుచుకుంటూ బాధితులకు న్యాయం అందించే విధంగా చూస్తాన్నారు. ప్రజావాణి ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారమయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తామన్నారు. ఫిర్యాదుల్లో భూ వివాదాలు, ఇంటినిర్మాణం అడ్డుకోవడం, గొడవలు ఇతర అంశాలకు సంబంధించి ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ తెలిపారు.

పొలాన్ని కబ్జా చేసి కులం పేరుతో దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలి

గద్వాల, అక్టోబర్ 14 : తన పొలాన్ని కబ్జా చేయడమే కాకుండా తనపై అకారణంగా దాడి చేసి కులం పేరుతో దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం గద్వాల డీఎస్పీ కార్యాలయంలో కేటీదొడ్డి మండలం పాగుంట గ్రామానికి చెందిన మహేశ్ ఫిర్యాదు చేశాడు. ఆయన కథనం ప్రకారం మహేశ్ ఈర్లబండ గ్రామ శివారులో కొంత భూమిని కొనుగోలు చేసి సాగు చేస్తున్నాడు. అయితే పాగుంట గ్రామానికి చెందిన కొంతమంది ఆగస్టు 22, 2024న పొలం పనులు చేసుకుంటున్న తనపై అకారణంగా దాడి చేసి కులం పేరుతో దూషించారని చెప్పారు. ఈ విషయంపై కేటీదొడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి రెండు నెలలు గడుస్తున్నా తనకు ఎలాంటి న్యాయం జరగకపోవడంతో డీఎస్పీకి ఫిర్యాదు చేయాల్సి వచ్చిందన్నారు. తనను కులం పేరుతో దూషించిన వ్యక్తులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని బాధిత కుటుంబ సభ్యులు డీఎస్పీని కోరారు.

డీఎస్పీ కార్యాలయం ఎదుట బాధిత కుటుంబం

చికిత్స పొందుతూ పూజారి మృతి

మల్దకల్, అక్టోబర్ 14 : మండల కేంద్రంలోని చింతలముని రంగస్వామి ఆలయ పూజారి సద్దల చిన్న రంగస్వామి (60) కర్నూల్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై నందికర్ తెలిపారు. గ్రామస్తుల కథనం మేరకు శనివారం ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం పూజారి స్వగ్రామమైన ఎల్కూర్‌కు బైక్‌పై బయలుదేరాడు. ఎద్దులగూడెం వద్ద కుక్క అడ్డురావడంతో కింద పడిపోయాడు. వెంటనే కుటుంబసభ్యులు గద్వాల ప్రభుత్వ దవాఖానకు తరలించగా పరిస్థితి విషమించడంతో కర్నూల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్యతోపాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

గోపాల్‌పేట, అక్టోబర్ 14 : వ్యక్తి అదృశ్యం పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై హరిప్రసాద్ కథనం మేరకు..మండల కేంద్రానికి చెందిన రాజు ఆదివారం ఉదయం వనపర్తికి వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లాడు. ఎంతకీ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అంతటా వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో అతడి భార్య వసంత సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధితులకు సెల్‌ఫోన్లు అప్పగింత

గోపాల్‌పేట, అక్టోబర్ 14 : మండల కేంద్రానికి చెందిన కొమారి యాదగిరి, ఏదుట్ల గ్రామానికి చెందిన చిక్కొండ్ర రాజమల్లు తమ సెల్‌ఫోన్లు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో పోయిన ఫోన్లు గుర్తించి, సోమవారం పోలీస్ స్టేషన్‌లో బాధితులకు అప్పగించారు.

వన్యప్రాణులను రక్షించుకోవాలి

పాన్‌గల్, అక్టోబర్14: వన్యప్రాణులను రక్షించుకోవాలని సాగర్ స్నేక్‌సొసైటీ జిల్లా అధ్యక్షుడు కృష్ణసాగర్ అన్నారు. మండలంలోని చింతకుంట గ్రామసమీపంలో శివమ్మ అనే మహిళారైతు పొలంలో పెద్దనాగు పామును కృష్ణసాగర్ పట్టుకొని సోమవారం అడవుల్లో వదిలారు. కార్యక్రమంలో స్నేక్ సొసైటీ సభ్యులు పరమేశ్వర్, రైతులు పాల్గొన్నారు.


చింతకుంట గ్రామసమీపంలో పొలంలో పెద్ద నాగుపామును పట్టుకున్న కృష్ణసాగర్

సర్టిఫికెట్లు ఇస్తారా..? ఇవ్వరా..?

- తాసీల్దార్ కార్యాలయంలో విద్యార్థి ఆవేదన

మానవపాడు, అక్టోబర్ 14 : సర్టిఫికెట్లు సమయానికి ఇవ్వడం లేదని కార్యాలయం చుట్టూ రోజుల తరబడి తిప్పుకుంటున్నారని, తాసీల్దార్ కార్యాలయ సిబ్బంది సరిగ్గా పని చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఓ విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేసింది. మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన హైమావతి ఓబీసీ, నాన్ క్రీమీలేయర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నది. సర్టిఫికెట్లు సమర్పించేందుకు చివరిరోజు ఉందని త్వరగా ఇవ్వాలని ఉదయం నుంచి కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్నామని తాసీల్దార్‌ను ఆమె తండ్రి ఇద్దరు వేడుకున్నారు. ఎంతకు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో ఇద్దరు తాసీల్దార్‌తో గొడవకు దిగారు. సర్టిఫికెట్లు ఇచ్చేంత వరకు వెళ్లేదిలేదని హైమావతి గట్టిగా మాట్లాడడం కేకలు వేస్తుండడంతో తాసీల్దార్ కార్యాలయం చుట్టుపక్కల ఉన్న వారందరూ కార్యాలయంలో ఏదో గొడవ జరుగుతుందని కార్యాలయానికి చేరుకున్నారు. ఒక్కరోజులో సర్టిఫికెట్ ఇవ్వడం కుదరదని తాసీల్దార్ నచ్చజెప్పినా హైమావతి మాత్రం సర్టిఫికెట్ ఇచ్చేంత వరకు వెళ్లేది లేదని గట్టిగా భీష్మించి కార్యాలయం ముందే నిలిచింది. చేసేది లేక తాసీల్దార్ హైమావతికి సర్టిఫికెట్ జారీ చేసింది. నిబంధనల ప్రకారం సర్టిఫికెట్లు జారీ చేస్తామని తాసీల్దార్ వహీదా ఖాతూన్ తెలిపారు.

సర్టిఫికెట్ జారీ చేయాలంటూ తాసీల్దార్‌ను కోరుతున్న హైమావతి

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

గద్వాలటౌన్, అక్టోబర్ 14: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలలో 2006-07విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుని నాటి మధురస్మృతులను పంచుకున్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాలకు రూ.70వేల వెచ్చించి సీసీ కెమెరాలు, టీవీని అందజేశారు. అలాగే దివంగత స్నేహితుడు జగదీశ్ కూతురు, కుమారుడు చదువు కోసం రూ.50వేలను కుటుంబానికి అందజేశారు. పూర్వ విద్యార్థుల సేవా గుణాన్ని ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు బీసీరెడ్డి, కృష్ణయ్య, మురళీకృష్ణ, కళావతి, విజయప్రభ, రాజేంద్రకుమార్, దినేశ్, బీసన్న తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా మృతి పాపం కేంద్రానిదే..

ఆత్మకూరు, అక్టోబర్ 14: ప్రొఫెసర్ సాయిబాబా మరణానికి కేంద్ర ప్రభుత్వమే కారణమని ఆత్మకూరు మండల వామపక్ష పార్టీల నాయకులు ఆరోపించారు. సోమవారం స్థానిక గాంధీచౌక్‌లో సాయిబాబా మృతికి సంతాపం ప్రకటిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకలను నక్సలైట్ ముద్రవేసి అకారణంగా సాయిబాబాను కేంద్ర ప్రభుత్వమే చంపిందన్నారు. చేయని తప్పుకు పదేండ్లు కఠిన జైలుశిక్ష విధించడం మూలంగానే ఆయన మరణించారన్నారు. సాయిబాబా మరణం పూర్తిగా కేంద్ర ప్రభుత్వ బాధ్యతేనన్నారు. ప్రజల సొమ్మును దోచుకునే కార్పొరేట్ కంపెనీలకు కేంద్ర ప్రభుత్వం కొమ్ము కాస్తుందన్నారు. ప్రజల కోసం ప్రశ్నించే వారిని అన్యాయంగా అణచివేస్తూ చంపేస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీల నాయకులు మహ్మద్, విజయరాములు, శ్రీహరి, ప్రసాద్, అజ్జపాగ లక్ష్మన్న, లక్ష్మీనారాయణశెట్టి, భరత్ పాల్గొన్నారు.

సాయిబాబా మృతికి సంతాపం ప్రకటించి మాట్లాడుతున్న వామపక్ష నాయకులు

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ఉండవెల్లి, అక్టోబర్ 14 : మండలంలోని పుల్లూరు గ్రామానికి చెందిన లక్ష్మన్న అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే విజయుడు గ్రామానికి వెళ్లి లక్ష్మన్న మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారిలో మనోధైర్యం నింపారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నేడు కౌన్సెలింగ్

గద్వాల టౌన్, అక్టోబర్ 14: డీఎస్సీ 2024లో నియామక పత్రాలు పొందిన అభ్యర్థులకు మంగళవారం ఉదయం 9గంటలకు కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు డీఈవో రవీందర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు నిర్ణీత సమయంలోగా తప్పక హాజరు కావాలని తెలిపారు. అభ్యర్థులు వర్జినల్ నియామక పత్రం, అర్హత పత్రాలు తప్పక వెంట తెచ్చుకోవాలని సూచించారు.

దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి టౌన్, అక్టోబర్ 14: జిల్లాలోని సమగ్ర శిక్ష పరిధిలోని కేజీబీవీలో ఏఎన్‌ఎం, అకౌంటెంట్ సిబ్బంది నియామకాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఈవో గోవిందరాజులు సోమవారం ప్రకటనలో తెలిపారు. కేజీబీవీ అమరచింత, రేవల్లి, పెద్దమందడి, ఖిల్లా ఘణపురం (జనరల్) పాఠశాలల్లో ఒక్కొక్కటి చొప్పున 4 ఏఎన్‌ఎం పోస్టులు, కేజీబీవీ ఆత్మకూరు, రేవల్లి, పెద్దమందడి పాఠశాలల్లో ఒక్కొక్కటి చొప్పున 3 అకౌంటెంట్ పోస్టులు ఖాళీలు ఉన్నాయన్నారు. ఏఎన్‌ఎం పోస్టులకు అర్హతలు ఇంటర్మీడియట్, ఏఎన్‌ఎం సర్టిఫికెట్, అదనపు సర్టిఫికెట్లు, అకౌంటెంట్ పోస్టుకు బీకాం, బీకాం కంప్యూటర్స్, అదనపు క్వాలిఫికేషన్ (ఎంకాం) అర్హత కలిగి ఉండాలన్నారు. తాత్కాలిక ఉద్యోగాల కోసం ప్రభుత్వం నిబంధనల ప్రకారం నియామకం చేస్తామని, ఆసక్తి గల మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని డీఈవో సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఈనెల 15 నుంచి 21వ తేదీ వరకు సాయంత్రం 5గంటల లోపు దరఖాస్తులు అందజేయాలన్నారు. దరఖాస్తు ఫారంలు http://deowanaparthy.eebly.com వెబ్‌సైట్‌లో పొందవచ్చని సూచించారు. ఇతర వివరాలకు డీఈవో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

నేటి నుంచి వాల్మీకి విగ్రహ పునఃప్రతిష్ఠాపనోత్సవాలు

మల్దకల్, అక్టోబర్ 14 : మండలకేంద్రంలో వాల్మీకుల సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన వాల్మీకి ఆలయంలో మంగళవారం నుంచి మూడు రోజులపాటు వాల్మీకి విగ్రహ పునఃప్రతిష్ఠాపనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 5:05 గంటలకు వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, కుంభం, బలి హరణం పూర్ణాహుతి కార్యక్రమాలతో పూర్తవుతాయని సంఘ సభ్యులు తెలిపారు.

మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన

మత్తుపదార్థాలపై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

ఉండవెల్లి, అక్టోబర్ 14 : మండలంలోని బస్వాపూర్‌లో మత్తు పదార్థాలు వినియోగం వాటి వల్ల కలిగే దుష్పరిణామాలపై జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాకారులు డ్రగ్స్, మత్తు పదార్థాలు వినియోగం వల్ల యువత పెడదారిన పడే అవకాశం ఉందని, తల్లిదండ్రులు వారిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు ఉండాలని ఆటపాటల ద్వారా వివరించారు. అదేవిధంగా అక్షరాస్యత, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, అంటరానితనం తదితర సమస్యలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాకారులు కేశవులు, కవిత, భూపతినాయుడు, డప్పు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ధరూరు, అక్టోబర్ 14 : అక్రమంగా ఓ గుడిలో నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పగించారు. పోలీసుల కథనం మేరకు మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఉండే ఓపాడుపడిన కర్రెమ్మ గుడిలో రాఘవేంద్ర అనే వ్యక్తి పది సంచుల రేషన్ బియ్యాన్ని నిల్వ చేశాడు. విషయం తెలుసుకున్న సివిల్ సప్లై అధికారి, పోలీసులు బియ్యాన్ని స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. సివిల్ సప్లై అధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టుబడిన బియ్యం 3.25క్వింటాళ్లు ఉన్నాయని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★ I, NARSIMHA P resident of H.No 4-18, Village Thimmannapally, Mandal Urukonda, District Nagarkurnool, Telangana-509357, have changed my daughter name from PATHARLA JESSICA to PATHARLA JESMITHA vide Affidavit dated 14/10/2024 before Advocate & Notary J.Shankaraiah, Kalwakurthy, Telangana.
NT-MBNR

CHANGE OF NAME
★ Passport No.G2998456, PRAVEEN KUMAR (old name), PRAVEEN SHETTY (New Name), R/o Flat No.8 Block A, Vandana Apartment , Laxmi Nagar, Mahabubnagar.
NT-MBNR

WANTED
★B.Sc. Computer Freshers 2022, 2023, 2024 Batch Male Candidates కావలెను. జీతము 17,200+ అలవెన్సులు కలవు. కాంటాక్ట్ నెం: 9848169290.
NT-336728

CHANGE OF NAME
I, MOHAMMED ABDUL SATTAR S/o MOHAMMED ABDUL WAHAB, R/o H.No.4-2-16/7/B, Ramaiah Bowli, Mahabubnagar Town & Dist., my old name is ABDUL SATTAR S/o ABDUL WAHAB I have changed my name as MOHAMMED ABDUL SATTAR S/o MOHAMMED ABDUL WAHAB.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది
ఈడిగి వరలక్ష్మి భర్త ఈడిగి శంకరన్న గౌడ్, వయస్సు : 46 సం॥లు, వృత్తి : బిజినెస్, ఇం.నెం. 4-43, తనగల గ్రామం, వడ్డేపల్లి మండలం, జోగులాంబగద్వాల జిల్లా. నా యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం.2606/2019, తేది: 04-09-2024 రోజున నా యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్‌ను నా యొక్క బైక్‌లో పెట్టుకొని తనగల నుండి శాంతినగర్‌కి బండిలో పెట్టుకొని బయలుదేరాను. శాంతినగర్ బ్యాంక్ వచ్చిన తరువాత చూసుకుంటే నా యొక్క లింక్ డాక్యుమెంట్ ఎక్కడో పడిపోయినది. అట్టి డాక్యుమెంట్ కొరకు చాలా సేపు వెతికినాను కాని దొరకలేదు. దొరికిన వారు ఈ క్రింది నంబరును సంప్రదించగలరు.
9912524425

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.